సాక్షి కర్నూలు

సోమవారం, 6, మే, 2024



భ్రామరికి పల్లకీ సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆదివారం పల్లకీ సేవ నిర్వహించారు. పల్లకీలో ఉత్సవమూర్తులను ఉంచి ఆలయ ప్రదక్షిణ చేశారు.



మల్లన్నకు నృత్యనీరాజనం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ నిత్యకళావేదికపై ఆదివారం హైదరాబాద్‌కు చెందిన సౌఖ్య నృత్య కళానికేతన్ వారి సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: అన్నప్రసాద వితరణ పథకానికి ఆదివారం ఏలూరుకు చెందిన శ్రీమాన్ నారాయణ చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత వాగ్వల చంటి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు.

న్యూస్‌రీల్

రూ.19 కోట్ల 'ఉపాధి' నిధులు విడుదల

కర్నూలు(అర్బన్): జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులకు రూ.19 కోట్లు విడుదలయ్యాయి. ఇందులో అధిక భాగం నిధులు ప్రాధాన్యత భవన నిర్మాణాలకు సంబంధించినవే కావడం విశేషం. ప్రాధాన్యత భవనాలు, ప్లాంటేషన్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, ఎస్‌డబ్ల్యూపీసీ పనులు, రోడ్లు, సోక్‌పిక్స్ తదితర పనులకు మొత్తం రూ.31.71 కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉంది. ఈ పనులకు ఇప్పటి వరకు రూ.19 కోట్లు విడుదలయ్యాయి. మిగిలిన బిల్లులకు సంబంధించిన నిధులు నేడో, రేపో విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తుగ్గలి మండలానికి రూ.1.55 కోట్లు, ఎమ్మిగనూరుకు రూ.1.35 కోట్లు, గోనెగండ్లకు రూ.1.31 కోట్లు, నందవరానికి రూ.1.27 కోట్లు, సీ బెళగల్‌కు రూ.1.14 కోట్లు, ఆదోనికి రూ.1.12 కోట్లు విడుదలయ్యాయి.

ఈవీఎంల కమిషనింగ్ పరిశీలన



ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియపై చర్చిస్తున్న జనరల్ అబ్జర్వర్ పంకజ్ కుమార్, జేసీ మౌర్య

కర్నూలు (సెంట్రల్): జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్‌లో జరుగుతున్న నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆ పార్లమెంటు జనరల్ అబ్జర్వర్ పంకజ్ కుమార్, ఆర్‌ఓ, జేసీ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఈవీఎం కమిషనింగ్ చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అక్కడ సిబ్బందికి సూచించారు.

ప్రశాంతంగా 'నీట్'



నీట్ రాసేందుకు వెళ్తున్న విద్యార్థినులు

కర్నూలు సిటీ: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో ఎన్‌టీఏ ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశాంతంగా ముగిసింది. ఎన్‌టీఏ నిబంధనలను అనుసరిస్తూ విద్యార్థులను గంట ముందుగానే కేంద్రాల్లోకి అనుమతించారు. మొత్తం 4,944 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు పేర్లు రిజిస్టర్ చేసుకోగా.. 4,838 మంది హాజరుకాగా, 106 మంది గైర్హాజరయ్యారు. ఎన్‌టీఏ నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేసి కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. విద్యార్థినుల ముక్కు పుడకలు, చెవుల దిద్దులు, చేతుల గాజులు, ఆభరణాలను తీయించారు. పరీక్ష కేంద్రాల వెలుపల విద్యార్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు.

వైభవంగా వసంతోత్సవాలు

ఆళ్లగడ్డ: దిగువ అహోబిలం క్షేత్రంలో అహోబిల లక్ష్మీనరసింహ స్వామి వసంతోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. చైత్ర కృష్ణ ఏకాదశి నుంచి మూడు రోజులపాటు స్వామికి వసంతోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా రెండో రోజు ఆదివారం ఉదయం దిగువ అహోబిలంలో వసంత మంటపంలో ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని కొలువుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పల్లకీలో స్వామి, అమ్మవారిని కొలువుంచి గ్రామోత్సవం నిర్వహించారు.



నిరుద్యోగ సమస్య తీరినట్లే

కాల్వబుగ్గ మీదుగా పిన్నాపురం వెళ్లాం. కొండల మధ్యలో అద్భుతంగా 'గ్రీన్‌కో' నిర్మిస్తోన్న పవర్‌ప్లాంటు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏకీకృత పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టు. రూ.15వేల కోట్లతో నిర్మిస్తున్నారు. సీఎం వచ్చి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర చరిత్రలో ఇదే భారీపెట్టుబడి పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల ఉద్యోగాలు రానున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరనుంది.



గోరుమానుకొండ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో వృద్ధురాలిని పరీక్షిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్

14 రకాల వైద్య పరీక్షలు

గోరుమానుకొండ ఆసుపత్రికి చేరుకున్నాం. పుష్పరాణి అనే సీహెచ్‌ఓ ఉన్నారు. ఓ వృద్ధురాలు ఆస్పత్రికి వస్తే పరీక్షిస్తున్నారు. అక్కడే 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు ఇస్తున్నారు. మరీ అవసరమైతే పెద్ద డాక్టర్లకు ఫోన్ చేసి రోగి పరిస్థితి వివరించి మందులు ఇస్తున్నారు. రోగం వస్తే ఊరు దాటే పనే లేదని గ్రామస్తులు తెలిపారు.

కొట్టినోన్ని.. పెట్టినోన్ని మర్సిపోరాదు

ఏ ఇంటికి వెళ్లినా.. ఏ ఊరులో అడుగుపెట్టినా.. సంక్షేమం స్వాగతిస్తోంది. లంచాలు ఇచ్చే పని లేదు, కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం అంతకన్నా లేదు.. అర్హులైతే చాలు ప్రభుత్వ పథకాలు తలుపుతడుతున్నాయి.. నగదు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి చేరుతోంది. ఇల్లు లేదనే బాధ లేదు.. పొలం ఎండిందనే బెంగ లేదు.. ఊళ్లకు ఊళ్లు పుట్టుకొస్తున్నాయి. వ్యవసాయం పండుగ అవుతోంది. పిల్లల చదువుకు భరోసా లభిస్తోంది.. ఆరోగ్యం చేరువైంది. ఉద్యోగాల విప్లవం వచ్చింది.. ఉపాధి కొత్త పుంతలు తొక్కుతోంది.. ఇలా ఒక్కటేమిటి, అన్ని వర్గాల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేరు నమ్మకానికి ప్రతిరూపంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో 'సాక్షి' ప్రజల నాడి తెలుసుకునేందుకు నిర్వహించిన రోడ్‌షో ఆద్యంతం సంక్షేమ బావుటా రెపరెపలాడింది.

– మొగిలి రవివర్మ, సాక్షి ప్రతినిధి, కర్నూలు

ప్రతి నోటా.. ఊరూరా ఇదే మాట

- ఐదేళ్లలో తలుపుతట్టిన సంక్షేమ పథకాలు
- సచివాలయం, విలేజ్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రాలతో మారిన రూపురేఖలు
- వలంటీర్ల సేవలతో సరికొత్త చరిత్ర
- లంచాలతో పనిలేదు, ఆఫీసుల మెట్లు ఎక్కే పనిలేదు
- కర్నూలు నుంచి బేతంచెర్ల మధ్య 'సాక్షి' రోడ్ షో

ఉదయం 6.30 గంటలు. కర్నూలు నగరంలోని సెంట్రల్ ప్లాజా నుంచి నంద్యాల రోడ్డుకు వెళ్తుంటే కార్పొరేషన్ పరిధిలో కేసీ కెనాల్ పక్కనే ఏర్పాటు చేసిన హాకర్స్ జోన్ వద్ద వీధి వ్యాపారుల కోలాహలం కనిపించింది. ఏమ్మా.. వ్యాపారం ఎలాగుందని చౌడమ్మ అనే మహిళను ప్రశ్నించగా ఎంతో సంతోషంగా చాలా బాగుంది సార్ అని చెప్పింది. గతంలో తోపుడుబండ్ల మీద వ్యాపారం చేసుకుంటూ, ఎండకు ఎండుతూ వానకు నానుతూ చానా కష్టాలు పడ్డామంది. ఇప్పుడు యా బాధ లేదు. హాయిగా నీడ పట్టున వ్యాపారం చేసుకుంటున్నామంది. ప్రభుత్వం నుంచి ఏమైనా మేలు జరిగిందా? అని ప్రశ్నిస్తే.. పిల్లలకు అమ్మ ఒడి, తల్లికి పింఛను, తనకు ఇంటి స్థలం ఇచ్చారని తెలిపింది. పక్కనున్న వ్యాపారులదీ ఇదే మాట. ఎక్కడికీ పోయే పని లేకుండా అన్ని పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయని సంబరపడ్డారు. అక్కడి నుంచి తాండ్రపాడు మీదుగా నేషనల్ హైవే చేరుకున్నాం. 'ఆరులైన్ల సూరత్ హైవే' పనులు దాదాపు పూర్తయ్యాయి. అలా.. నన్నూరు మీదుగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు చేరుకున్నాం. టీడీపీ ప్రభుత్వం రూ.38కోట్లు ఖర్చు చేసి హడావుడిగా ప్రారంభోత్సవం చేసినా, ఒక్క విమాన సర్వీసు నడపలేకపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.240 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తిం చేసింది. ప్రస్తుతం వైజాగ్, చెన్నై, బెంగళూరుకు సర్వీసులు నడుస్తున్నాయి. అక్కడి నుండి ముందుకెళ్తే 90శాతం పూర్తయి చివరి దశలో ఉన్న జయరాజ్ ఇస్పాత్ స్టీల్‌ప్లాంటు కన్పించింది. ఈ ప్రాంతంలో 10,900 ఎకరాలను ప్రభుత్వం మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తోంది. సిగాచీ, ఆర్‌పీఎస్ లాంటి పరిశ్రమలు రాబోతున్నాయి. మారుతి–సుజుకికి కూడా ఫార్మా కంపెనీకి దరఖాస్తు చేసుకుంది. అక్కడి నుండి హుస్సేనాపురం చేరుకున్నాం. పాణ్యం నియోజకవర్గం. ఊళ్లోకి వెళ్లగానే రచ్చకట్టపైన కొందరు పడుకుని సేద తీరుతున్నారు. అందరూ రైతులే. ఏమన్నా! ఎన్నికల పరిస్థితి ఇలా ఉందని మాట కలిపాం. నిజం చెప్పాలంటే ఈ ప్రభుత్వంల ఎవరికీ ఎలాంటి కష్టం లేదు. ఎన్ని పథకాలు వస్తున్నాయో కూడా చెప్పలేం. వలంటీర్లు వస్తున్నారు, వేలిముద్రలు వేయించుకుంటున్నారు.. డబ్బులు అకౌంట్లలో పడుతున్నాయి. ఎవ్వరికీ లంచం ఇచ్చే పనిలేదు, యాడికీ పోయే పనిలేకుండా అన్ని పథకాలు ఇంటికే వస్తున్నాయి.. ఇంతకంటే ఏం కావాల..' అని వెంకటేశ్వర్లు చెప్పారు. ఆయనే మళ్లీ కల్పించుకొని ఊర్లనే సచివాలయం, ఆర్బీకే, ఆస్పత్రి ఏర్పాటు చేసినారని.. శానా మంచి జరిగిందన్నారు.

అక్కడి నుండి ఊళ్లోకి వెళ్లాం. రామలక్ష్మి అనే పెద్దావిడను పలకరించాం. ఏం పెద్దమ్మా.. రాజకీయం ఎలా ఉందని అడిగితే 'మంచి సేసినోడికే అండగా ఉండాలయ్యా. లేదంటే పాపం!' అని సెప్పింది. ఆమె ఇంటి ఎదురుగా తోపుడు బండిపై బట్టలు ఐరన్ చేస్తున్న నాగలక్ష్మిని పలకరించాం. ఆమెదీ అదే మాట. అలాగే ముందుకెళ్లాం.. మద్దమ్మ అనే ముసలావిడతో మాట్లాడితే.. గతంలో పింఛిని కోసం వెళ్లి శానా అవస్థలు పడేటోళ్లమంది. కూడు నీళ్లు లేకుండా ఆఫీసు కాడా ఉండాల్సి వచ్చేదంది. ఇప్పుడు నిద్ర మంచానే వచ్చి అవ్వా ఇదిగో నీ పింఛిను డబ్బులంటూ వలంటీర్లు చేతిలో పెడుతున్నారు. మాలెక్క ముసిలోళ్లకు శానా మంచి సేసినాడు నాయనా అంది. అక్కడి నుంచి తిరిగి హైవేకు వచ్చి సోమయాజులపల్లెకు పోయినాం. రాములమ్మ అనే వృద్ధురాలిని పలకరించాం. 'భర్త చనిపోయాడు. పింఛన్ వస్తోంది. చేయూత వస్తోంది. ఈ డబ్బులతోనే అద్దె ఇంట్లో బతుకుతున్నా. ఇదీ లేకపోతే నా పరిస్థితి ఏంటయ్యా! ఆ మహానుభావుడి సలవే! అంది.

పాలనపై స్పష్టత

అక్కడి నుండి వెంకటాపురం వెళ్లాం. ఎండకు చెట్టుకింద అరుగుపై పది మందికి పైగా పడుకున్నారు. మేం వెళ్లగానే అంతా లేచి కూర్చున్నారు. వారితో కాసేపు మాట్లాడాం. రేపు ఒకటో తారీఖు.. పింఛన్ రావాల. ఇంతకు ముందు ఇంటికి తెచ్చిస్తుండ్రి. ఇప్పుడు ఆ నిమ్మగడ్డ రమేశ్, చంద్రబాబు చేసిన పనికి అకౌంట్లలో వేస్తారంట అని వెంకటేశ్వర్లు అనే రైతు బండిపై కూర్చుని వ్యంగంగా అన్నాడు. దీంతో రోజువారీ మార్పులతో పాటు పాలన, విధానపరమైన నిర్ణయాలపై పల్లె ప్రజలకు ఎంత స్పష్టమైన అవగాహన ఉందో స్పష్టమైంది. ఇంతలోనే వెంకట్రాముడు అనే మరో రైతు మాట్లాడుతూ మా ఊరంతా మంచిగా ఉంటామయ్యా! ఓట్లు వచ్చినప్పుడు ఎవరికి నచ్చినట్లు వాళ్లు వేసుకుంటారు. మాకు ఎవరు మంచి చేసింటే వాళ్లకే ఓటు వేస్తాం అన్నారు.



హుసేనాపురంలో రచ్చబండపై కూర్చున్న గ్రామస్థులు

> తుంగభద్ర పుష్కరాల కోసం కర్నూలు నగరం మొత్తం రోడ్లు వేశారు. రూ.16కోట్లు ఖర్చు చేశారు. విస్తారమైన రోడ్లు. గాయత్రి ఎస్టేట్‌లో కోవిడ్‌ను దిగ్విజయంగా జయించినందుకు గుర్తుగా ఏర్పాటు చేసిన స్టాచ్యూ. సి. క్యాంపులో మినీ కొండారెడ్డి బురుజు మరింత వన్నె తెచ్చాయి.

నంద్యాల జిల్లా ప్రజల మాట ఇదే..

అక్కడి నుండి నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం గోరుమానుకొండ చేరుకున్నాం. అక్కడ విశ్వేశ్వరి, నాగమ్మ అనే ఇద్దరు మహిళలతో మాట్లాడాం. ఇద్దరి బిడ్డలకు అమ్మఒడి వస్తోంది. డ్వాక్రా రుణాలు సున్నా వడ్డీతోనే తీసుకుంటున్నారు. అనారోగ్యం వస్తే పక్కనే ఉన్న ఆస్పత్రికి వెళుతూ సంతోషంగా ఉన్నాం. బడి, సచివాలయం, ఆర్బీకే, ఆస్పత్రి ఒక్కమాటలో చెప్పాలంటే మా ఊరు మారింది.' అని సంబరపడ్డారు. అక్కడి నుండి బేతంచెర్లకు బయలుదేరాం. దారిలో యూరోపియన్ మోడల్ భవనాలు కన్పించాయి. మహాత్మజ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ. విదేశాల్లో ఉన్నట్లు అన్పించింది. రూ.36కోట్లతో నిర్మిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ తరగతులు మొదలవుతాయి. అక్కడి నుంచి కాస్త ముందుకుపోతే మరో యూరోపియన్ మోడల్ నిర్మాణాలు. రూ.8కోట్లతో ఓ ఐటీఐ కాలేజీ, పక్కనే రూ.4కోట్లతో ఎంఎస్‌ఎంఈ శిక్షణ కేంద్రం. బహుశా రాష్ట్రంలో ఇలాంటి అద్భుత కట్టడాలు ఎక్కడ లేవు అన్పించింది.



5 నిముషాల్లో పనయింది

నేను బ్యాంకులో పాసుబుక్కులు పెట్టి క్రాప్‌లోను తెచ్చుకున్నా! రెన్యువల్ చేసేందుకు వెళ్తే నా ఐదెకరాల్లో 2.5 ఎకరాలు నా పేరుతో లేదన్నారు. తీరా చూస్తే భర్త చనిపోతే ఓ మహిళ తన పేరుతో భూమి మార్చుకునేటప్పుడు నా భూమి ఆమె పేరున మారిపోయింది. నేను సచివాలయానికి వెళ్లా. అర్ధగంటలో వాళ్లు చూసి ప్రింట్ తీసిచ్చి ఓర్వకల్‌కు పంపినారు. అక్కడ 5 నిమిషాల్లో నా పని అయిపోయింది. ఇట్లాంటి సమస్య గత ప్రభుత్వంలో వచ్చింటే ఎన్ని నెలలు తిరగాల్సి వచ్చో.

– వెంకటేశ్వర్లు, హుసేనాపురం



ఇంత మంచి సేసినోన్ని యాడా సూడల్యా

నాకు 10 ఎకరాలుంది. రైతుభరోసా, చేయూత, మా కొడుకు పిల్లోళ్లకు అమ్మ ఒడి వచ్చాంది. ఇంగో విషయం. నాకు కాలు దెబ్బతింటే ఇంతకు ముందు కర్నూలు గౌరీగోపాల్ ఆస్పత్రికి వెళ్లా. రూ.1.50లక్షలు అయింది. బాక్కాలేదు. తర్వాత నేను కర్నూలు పెద్దాస్పత్రికి వెళ్లి పదిరోజులుంటి. ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ సేసినారు. రూ.2,850 నా డబ్బులతో బయట మందులు తెస్తే అది కూడా ఇచ్చినారు. ఇంటికి వస్తే నేను ఇంటి వద్దే ఉన్నానని ఆరోగ్య ఆసరా ద్వారా రూ.30వేలు ఇచ్చినారు. ఇంత మంచి చేసినోన్ని, పెభుత్వాన్ని నా జీవితంలో సూడల్యా.


– అబ్దుల్ రసూల్, హుసేనాపురం



కర్నూలు–బేతంచెర్ల మధ్యలో కొత్తగా నిర్మించిన రహదారి

నగర పంచాయతీ 'మార్పు'

బేతంచెర్లకు రాగానే ఫోర్‌లైన్ దారి. పంచాయతీగా ఉన్నది ఈ ప్రభుత్వంలో నగరపంచాయతీకి ప్రమోట్ అయింది. అందుకే ఈ మార్పు. కొత్తగా బస్టాండ్, 11 పడకల ఆస్పత్రిని 30పడకలుగా అప్‌గ్రేడ్ చేశారు. రూ.2.29కోట్లతో ఆపరేషన్ థియేటర్‌తో పాటు ఆస్పత్రిని ఆధునికీకరించారు. రోగులకు మంచి వైద్యసేవలు అందుతున్నాయి. ప్రతీ వీధిలో సిమెంట్‌రోడ్లు నిర్మించారు. సంతమార్కెట్, మార్కెట్‌యార్డు, రైతుబజార్, పార్కులు అన్నీ అద్భుతంగా నిర్మించారు. రాష్ట్రంలోని మోడల్ నియోజకవర్గంగా డోన్ నిలిచింది. అందులో భాగంగానే అభివృద్ధి కన్పించింది. ఊళ్లోకి వెళ్లి విజయకుమారి అనే మహిళతో మాట్లాడాం. 30 ఏళ్లగా తాగునీటి సమస్య ఉంది. మంత్రి బుగ్గన గోరుకల్లు నుంచి నీటిని తీసుకొచ్చి సమస్య తీర్చినారు. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందీ లేదని ఆమె ఎంతో సంతోషపడింది. ఇలా ఒక ఇల్లు, పల్లె కాదు.. కర్నూలు నుంచి పిన్నాపురం, అక్కడి నుంచి బేతంచెర్ల 70 కిలోమీటర్లలో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పనితీరుపై స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. 'కొట్టినోన్ని.. పెట్టినోన్ని మర్సిపోం' అంటున్నారు.



సెగలు..భగభగలు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు



మండే ఎండలకు భక్తుల్లేక నిర్మానుష్యంగా మహానంది ఆలయ ప్రాంగణం

కర్నూలు(అగ్రికల్చర్)/మహానంది: ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత ఏడాది వరకు 46 డిగ్రీల వరకే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది గరిష్టంగా నంద్యాల జిల్లాలో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకు గురి చేస్తోంది. గతేడాది కర్నూలులో గరిష్టంగా 43 నుంచి 44 డిగ్రీల వరకే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సారి 45.9 డిగ్రీలకు చేరింది. ఉదయం పూట గాలిలో తేమ 60 నుంచి 70 శాతం, మధ్యాహ్నం 30 నుంచి 40 శాతం ఉండాలి. గాలిలో తేమ శాతం కనిష్టస్థాయికి పడిపోవడంతో వేడిగాలుల తీవ్రత పెరిగింది. ఆదివారం నంద్యాలలో 45.8, సంజామలలో 45.4, కోవెలకుంట్లలో 44.7, బేతంచెర్లలో 44.5, ఎమ్మిగనూరులో 44.6,సి.బెళగల్‌లో 45.3, కల్లూరులో 44.8, కోసిగిలో 44.6, మద్దికెరలో 45.5, పత్తికొండలో 45.2 డిగ్రీల ప్రకారం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదోనిలో 38.9, గూడూరులో 43.2, హొళగుందలో 43.7,కౌతాళంలో 44, మంత్రాలయంలో 41.4, పెద్దకడుబూరులో 43.2, బనగానపల్లెలో 43, డోన్‌లో 44.2, మహానందిలో 43.7, పాణ్యంలో 41.8, రుద్రవరంలో 41.3 డిగ్రీల ప్రకారం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ మండలాల్లో హీట్‌వేవ్ నమోదు అయినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ప్రకటించారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్

- మూడు రోజులపాటు నిర్వహణ
- ప్రతి నియోజకవర్గంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



కోడుమూరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం ప్రారంభమై మూడు రోజుల పాటు కొనసాగనుంది. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు 20,365 మంది ఉన్నారు. వీరంతా మే 6, 7, 8 తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం నగరంలోని ఫెలిసిటేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన పరిశీలించారు. అలాగే ఆర్వోలతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటర్ల సందేహాల నివృత్తి చేసేందుకు ఫెసిలిటేషన్ సెంటర్ల దగ్గర హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత పోస్టల్ బ్యాలెట్లను సమీపంలోని ట్రెజరీల్లో డిపాజిట్ చేయాలన్నారు. కాగా, ఫెసిలిటేషన్ సెంటర్లలో విధులు నిర్వహించే ఉద్యోగులు ఉదయం 7 గంటలకు వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏ రోజూ ఎంతమంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్న సమాచారం కచ్చితంగా ఉండాలన్నారు.

నేడు కూడా ఫామ్–12 ఇచ్చి ఓటు వేయవచ్చు

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఫామ్–12 ఇవ్వకపోతే కంగారు పడాల్సిన అవసరంలేదు. సోమవారం కూడా ఫెసిలిటేషన్ సెంటర్లకు వెళ్లి ఫామ్–12 తోపాటు ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ ఇస్తే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఆర్వోలు అవకాశం కల్పిస్తారు. అయితే వారి పేరు ఓటరు జాబితాలో కచ్చితంగా పేరు ఉండాలి. అంతేగాక వారి ఓటు ఏ నియోజకవర్గంలో ఉంటుందో అక్కడే వెళ్లి పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

నియోజకవర్గం	ఫెసిలిటేషన్ సెంటర్	కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్
కర్నూలు	ఇందిరాగాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఏక్యాంపు కర్నూలు	08518-249766
పాణ్యం	గవర్నమెంట్ బాయ్స్ హైస్కూలు, బీక్యాంపు, కర్నూలు	8518-294800
పత్తికొండ	గవర్నమెంట్ హైస్కూలు, పత్తికొండ	08520-234112
కోడుమూరు	గవర్నమెంట్ అర్బన్ మోడల్ హైస్కూలు, కర్నూలు	08518-294467
ఎమ్మిగనూరు	ఎంపీడీఓ ఆఫీసు మీటింగ్ హాలు, ఎమ్మిగనూరు	08512-228210
మంత్రాలయం	జెడ్పీహెచ్ఎస్, మంత్రాలయం	08512-279440
ఆదోని	నెహ్రూ మెమోరిల్ ఉనత్న పాఠశాల, ఆదోని	08512-252339
ఆలూరు	గవర్నమెంట్ బాయ్స్ హైస్కూలు-2, ఆలూరు	08523-235010

ముందస్తు సమాచారం

హోం ఓటింగ్‌కు సంబంధించి ఎవరి ఇంటికైతే వెళ్తున్నారో ముందుగా సంబంధిత ఓటర్లకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల అధికారులను టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర సృజన ఆదేశించారు. జిల్లాలో హోం ఓటింగ్ ఓటర్లు 997 మంది ఉన్నారని, హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం 60 మొబైల్ పోలింగ్ టీంలను నియమించినట్లు చెప్పారు. ఒక్కో టీంలో పీఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్,పోలీసు, వీడియోగ్రాఫర్ ఉంటారని తెలిపారు. మొబైల్ టీంలు కచ్చితంగా అవసరమైన సామగ్రిని తీసుకెళ్లాలని, ప్రక్రియలో రాజకీయపార్టీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. హోం ఓటింగ్ ప్రక్రియను మొత్తం వీడియోగ్రఫీ చేయించాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆర్వోలు నారపురెడ్డి మౌర్య, భార్గవ్‌తేజ, శివ్ నారాయణ్ శర్మ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.


దీ కోటకొండలో అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఆలూరు అభ్యర్థి బుసినె విరూపాక్షి


ఆదోని టౌన్: రోడ్‌షోలో వైఎస్సార్‌సీపీ జెండాల రెపరెపలు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి


బేతంచెర్ల: ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలో నవరత్నాల చీరలతో మహిళలు


ఆర్‌ఎస్ రంగాపురంలో ప్రసంగిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

పోటెత్తిన ప్రచారం

ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ఊరూరా ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ చూసినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ అభిమాన నేతలకు ఘన స్వాగతం పలుకుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్


రుద్రవరం: ముత్తలూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి


ఆత్మకూరు: కొత్త రామాపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


జూపాడుబంగ్లా: బన్నూరు రోడ్డుషోకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి


కొలిమిగుండ్ల: చింతలాయిపల్లెలో రోడ్‌షోకు హాజరైన జనం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


ఎమ్మిగనూరు: పట్టణంలో రోడ్‌షోకు హాజరైన జనం, ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక, చిత్రంలో ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య


బొమ్మల సత్రం: నంద్యాల ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన


కర్నూలు సిటీ: కర్నూలు మండలం ఆర్.కె దుద్యాలలో ప్రచారం చేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి


కర్నూలు: ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న టీడీపీ కార్యకర్తలు


పాణ్యం: కందికాయపల్లెలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు


పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని సన్మానిస్తున్న అభిమానులు

కేఎంసీలో పలువురు వైద్యుల బదిలీ

కర్నూలు(హాస్పిటల్):కర్నూలు మెడికల్ కాలేజీ నుంచి ఆదోని మెడికల్ కాలేజీకి పలువురు వైద్యులు బదిలీ అయ్యారు. ఇందులో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మహేశ్వరరెడ్డి, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ టి. మురళీకృష్ణ, గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సి. విజయలక్ష్మి, పాథాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ.సంపూర్ణ, పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శ్రీలత, ఆప్తల్మాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ ఆర్. నివేదిత ఉన్నారు. అలాగే గైనకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.కుముద, అనెస్తీషియా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. మురళీప్రభాకర్, అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.లోకనాథమ్,ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ సాహిల్, జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ. హర్షవర్ధన్‌రెడ్డి, డీవీఎల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శిరీషారాణి, జనరల్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.జగన్‌మోహన్‌రెడ్డి,రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వినోద్‌కుమార్, డెంటిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీసీ. బాలాజీని బదిలీ చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్‌నిబంధనల మేరకు ఈ బదిలీలు నిర్వహించినట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నందీశ్వరస్వామికి విశేషపూజలు


శనగల బసవన్నకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయప్రాంగణంలోని శనగల బసవన్నగా పేరుపొందిన నందీశ్వరునికి శాస్త్రోక్తంగా అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. శుద్ధ త్రయోదశి, బహుళ త్రయోదశి రోజులలో నందీశ్వరస్వామి పూజను భక్తులు పరోక్షంగా నిర్వహించుకునే అవకాశం దేవస్థానం కల్పించింది. ఆదివారం త్రయోదశిని పురస్కరించుకుని 16 మంది భక్తులు పరోక్ష సేవగా నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకున్నారు. అనంతరం నూతన వస్త్రసమర్పణ విశేషార్చనలను, నానపెట్టిన శనగలను, క్షేత్రపాలకునికి ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించి కర్పూరనీరాజనాలు అర్పించారు.

టీడీపీపై ప్రజల తిరుగుబాటు

- టీడీపీ నాయకురాలు బొజ్జమ్మను నిలదీసిన డిగ్రీ విద్యార్థి


ఓబులాపురంలో టీడీపీ నాయకురాలు బొజ్జమ్మతో గ్రామస్తుల వాగ్వాదం

ఆలూరు: టీడీపీ నాయకులపై ప్రజలు తిరగబడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పనులు చేయకుండా ఇప్పుడు ఓటు అడగడానికి ఎలా వస్తున్నారంటూ నిలదీస్తున్నారు. దేవనకొండ మండలం ఓబుళాపురం గ్రామంలో ఆదివారం ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడు తరఫున ప్రచారం ఆ పార్టీకి చెందిన ఆస్పరి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ(సుశీలమ్మ), దేవనకొండ మాజీ సర్పంచ్ ఉచ్చీరప్పతోపాటు మరికొంత మంది నాయకులు ఓబుళాపురం గ్రామానికి వెళ్లారు. అధికారంలో ఉన్న సమయంలో గ్రామానికి ఒక్క పని కూడా చేయలేదని బొజ్జమ్మను డిగ్రీ విద్యార్థి గొల్లరవి నిలదీశారు. అందుకు ఆగ్రహించిన బొజ్జమ్మ విద్యార్థి చొక్కా పట్టుకుని చెంపపై కొట్టేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. యువకుడిపై చేయి చేసుకుంటే ఇక్కడి నుంచి వెళ్లలేవని బొజ్జమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులపై మండిపడుతూ 'మీ అంతు చూస్తా'నని బొజ్జమ్మ వేలెత్తి చూపడం వివాదాస్పదమైంది. వెంటనే ఇక్కడి నుంచి 'మీరు వెళ్లిపోండి' అంటూ గ్రామస్తులు కేకలు వేయడంతో బొజ్జమ్మ తన వాహనంలో స్వగ్రామమైన జిల్లేడుబుడకలకు వెళ్లిపోయారు.

నయవంచకుడు చంద్రబాబు


సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి

- ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో టీడీపీ జత కట్టింది
- ఉమ్మడి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి

కర్నూలు (టౌన్): హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచే నయవంచకుడు చంద్రబాబు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి విమర్శించారు. ఆదివారం రాత్రి స్థానిక ఎ.క్యాంప్‌లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
చంద్రబాబు చెప్పే మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో టీడీపీ జత కట్టిందనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో 99 శాతం హామీలను అమలు చేశారన్నారు. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అందించారన్నారు. కర్నూలు నియోజకవర్గంలో తండ్రి బీజేపీలో ఉంటే కొడుకు టీడీపీలో ఉన్నారని, వ్యాపారస్తులకు నీతినిజాయితీ కలిగిన ఇంతియాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందన్నారు. కలెక్టర్ హోదాలో పనిచేసిన ఇంతియాజ్‌ను ప్రజలందరూ అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలింగ్ ఆసన్నమైందని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి, ఆదర్శం తన ధ్యేయమన్నారు. తనను గెలిపిస్తే కర్నూలును మహానగరంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ విజయమనోహరి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

హిటాచీ, టిప్పర్ సీజ్

కర్నూలు (న్యూటౌన్): గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలోని సర్వే నంబర్ 88లో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న హిటాచీ, ఒక టిప్పర్‌ను సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు. అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారనే సమాచారంతో జిల్లా మైనింగ్ అధికారులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్న ఒక హిటాచీతో పాటు ఒక టిప్పర్‌ను సీజ్ చేసి కె నాగలాపురం పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలించిన వ్యక్తులకు షోకాజ్, సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో జిల్లా మై నింగ్ విజిలెన్స్ ఏడీ బైరాగినాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలి మృతి


భవానీ లీలావతమ్మ (ఫైల్)

మహానంది: మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు, రచయిత్రి భవానీ లీలావతమ్మ (58) రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. నంద్యాలలో నివాసముంటున్న ఆమె హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న చిన్న కుమారుడి వద్దకు పిన్నితో కలసి బయలుదేరారు. మార్గమధ్యలో జడ్జర్ల సమీపంలో ఆశ్రమాన్ని సందర్శించేందుకు వెళ్లారు. అనంతరం అక్కడి నుంచి ఆటోలో బస్టాండ్‌కు వస్తుండగా ప్రమాదవశాత్తూ లారీ ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలంలో లీలావతమ్మ పిన్ని అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడిన లీలావతమ్మ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు మూడు సార్లు అందుకున్నారని, తెలుగు భాష అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, కళార్థి కవనం పుస్తకాన్ని రాశారని సహో ఉపాధ్యాయుడు నారాయణ ఆదివారం తెలిపారు.

30 పోలీస్ యాక్ట్ అమలు

బొమ్మలసత్రం: నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున పోలీసులు అనుమతి లేకుండా సమావేశాలు, సభలు, ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించకూడదని డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పోలీసుల అనుమతి తీసుకోకుండా కార్యక్రమాలు చేపడితే శాంతిభద్రతలకు భంగం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని, అనుకోని సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

క్లుప్తంగా

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పాణ్యం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం ఆయన ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పాణ్యంలోని ఆర్‌జీఎం, శాంతిరాం ఫార్మసీ, మెడికల్ కళాశాలలను పరిశీలించారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రతపై ఆరా తీశారు. గదుల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. కిటికీలు లేకుండా చూడాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను తీసుకొచ్చే వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో అభ్యర్థులు, ఏజెంట్లు కూర్చునే స్థలంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, అడిషినల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, డీఎస్పీ రవింద్రనాథ్‌రెడ్డి, సీఐ నల్లప్ప ఉన్నారు.

గ్యాస్ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కోడుమూరు రూరల్: కోడుమూరు గుంతకంటి వీధిలోని ఓ ఇంట్లో గ్యాస్ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. గుంతకంటి వీధికి చెందిన రవి ఎప్పటిలాగే ఆదివారం ఉదయాన్నే పనులకు వెళ్లాడు. భార్య సుజాత తమ బంధువులకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఇంటికి తాళం వేసి పిల్లలను తీసుకుని ఆస్పత్రికి వెళ్లింది. మధ్యాహ్నం పని ముగించుకుని ఇంటికొచ్చిన రవి ఇంటి తలుపులు తెరిచి గ్యాస్ వాసనను గమనించకుండా లైట్, ఫ్యాన్ వేశాడు. అప్పటికే ఇళ్లంతా గ్యాస్‌తో నిండిపోవడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో రవి తీవ్రంగా గాయపడ్డాడు. రవి ఇంటితో పాటు పక్క ఇంటి గోడలు బీటలువారాయి. వస్తువులు ధ్వంసమయ్యాయి. స్థానికులు రవిని కోడుమూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

హుబ్లీ-విజయవాడ రైల్లో చోరీ

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం రైల్వే స్టేషన్ సమీపంలో సిగ్నల్ కోసం నిలిచిన హుబ్లీ-విజయవాడ రైలులో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగినట్లు కర్నూలు రైల్వే సీఐ అశోక్ కుమార్ తెలిపారు. నంద్యాల నుంచి డోన్ వైపు అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు వస్తుండడంతో హుబ్లీ రైలును ఆపారన్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు రైలులోకి ప్రవేశించి మహిళా ప్రయాణికురాలి మెడలో ఉన్న 30 గ్రాముల బంగారు గొలుసును చోరీ చేసినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు,

ట్రాక్టర్ ఢీకొని స్కూటరిస్టు మృతి




మృతుడు కొట్టాల నారాయణస్వామి

ఆస్పరి: మండలంలోని జొహరాపురం గ్రామ సమీపంలో ఆదివారం స్కూటర్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ఆస్పరి సీఐ హనుమంతప్ప వివరాల మేరకు.. మొలగవల్లి గ్రామానికి చెందిన కొట్టాల నారాయణస్వామి, మహాదేవప్ప ఆస్పరి నుంచి స్వగామానికి వెళ్తుండగా జొహరాపురం సమీపంలో పొలాల్లోని మట్టిని జొహరాపురానికి తీసుకొస్తున్న ట్రాక్టర్ స్కూటర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొట్టాల నారాయణస్వామి (45) అక్కడికక్కడే మృతి చెందాడు. మహాదేవప్ప గాయపడ్డారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గాయపడిన మహాదేవప్పను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మోసం చేసి.. మొసలి క'న్నీ'రు'

- తుమ్మిళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అప్పట్లో మంత్రిగా ఉన్న టీజీ వెంకటేష్
- 2017లోనే ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం
- నీటిని తోడేస్తుండడంతో సుంకేసుల బ్యారేజీకి తగ్గుతున్న ఇన్‌ఫ్లో
- అప్పట్లో అధికారంలో ఉండి నోరు మెదపని చంద్రబాబు
- నేడు ఎన్నికల సమయంలో నీటి ఎద్దడి అంటూ అసత్య ప్రచారం



సుంకేసుల బ్యారేజీకి ఎగువన నిర్మించిన తుమ్మిళ్ల ఓపెన్ ఛానల్



తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం

కర్నూలు సిటీ: కర్నూలు నగర వాసులను మోసం చేసి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ కర్నూలు అభ్యర్థి టీజీ భరత్ మొసలి కన్నీరు కారుస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారంలో ఉన్న సమయంలో నగరానికి శాశ్వతంగా మంచినీటి సమస్యను చూపకుండా.. ఉన్నదారులను మూసేసి, నేడు కపట నాటకమాడుతున్నారు. కర్నూలులో నీటి కష్టాలు లేకపోయినా ఉన్నట్లు ప్రజలపై ప్రేమను ఒలకబోస్తూ అలవోకగా అబద్ధాలను వల్లిస్తున్నారు.

ఇదీ వాస్తవం..

కర్నూలు నగర వాసుల దాహార్తి తీర్చేందుకు సుంకేసుల బ్యారేజీ నీరే ఆధారం. ప్రతి ఏటా బ్యారేజీలో పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేసేవారు. విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీకి ఎగువన 8 కి.మీ దూరంగా ఎడమ వైపుకు ఆర్డీఎస్ కాల్వ ఆయకట్టు కోసం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. ఈ పథక నిర్మాణం సమయంలో తెలుగుదేశం అధికారంలో ఉండి కూడా అడ్డుకోలేకపోయింది. దీంతో పాటు అసలు ఆ పథకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది కూడా ఉమ్మడి రాష్ట్రంలో విభజనపై రగడ జరుగుతున్న సమయంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా టీజీ వెంకటేష్ కావడం గమనార్హం.

తుమ్మిళ్లపై నోరు మెదపని బాబు

తుంగభద్ర నది జలాల్లో కేసీ కెనాల్‌కు 31.9 టీఎంసీలు, ఆర్డీఎస్ కాల్వకు 15.9 టీఎంసీల నీటిని బచావత్ ట్రిబ్యూనల్ కేటాయింపులు చేసింది. ఇందులో కేసీకి 10 టీఎంసీలు, ఆర్డీఎస్‌కు 6.50 టీఎంసీలు తుంగభద్ర డ్యాం నిల్వ నీటి నుంచి, మిగిలింది నీటి ప్రవాహం నుంచి వాడుకోవాలి. కానీ ఆర్డీఎస్ కాల్వ కర్ణాటకలో వస్తుండడంతో అక్కడ కన్నడిగులు నీటిని దిగువ రానివ్వడం లేదని, డిస్ట్రిబ్యూటరీ 24 నుంచి 40 వరకు ఉన్న 55 వేల ఎకరాల కోసం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని సుంకేసుల బ్యారేజీకి 8 కి.మీ దూరంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. 2017లో సర్వే చేసి 2018లోనే పనులు చేసి ట్రయల్‌రన్ చేసి నీటిని తోడేస్తున్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న చంద్రబాబు దీనిపై ఏ రోజూ ప్రశ్నించలేదు. కనీసం అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కర్నూలులో జలదీక్ష చేపట్టి తుమ్మిళ్లపై ఆందోళన వ్యక్తం చేశారు.

ముందు చూపుతో తప్పిన ముప్పు

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 52 వార్డులు ఉండగా.. 6.50 లక్షల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. ఈ జనాభాకు నీటిని సరఫరా చేసేందుకు 4,410 ఎల్‌ఎండీ సామర్థ్యం కలిగిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో 4,300 ఎల్‌ఎండీ నీరు నిల్వ ఉంచారు. నగర జనాభాకు ప్రతి రోజు 130.43 ఎల్‌ఎండీ నీటిని సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం 113.70 ఎల్‌ఎండీ నీటిని సరఫరా చేస్తున్నారు. మిగిలిన 12.30 ఎల్‌ఎండీ నీటిని 491 చేతి పంపులు, 143 కరెంటు బోర్ వెల్స్, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వేసవిలో నీటి ముప్పును ముందుగానే గుర్తించిన అధికార యంత్రాంగం గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ)లో నీటిని నిల్వ చేసింది. ప్రస్తుతం జీడీపీలో 1.645 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం నగర వాసుల దాహార్తికి 95 క్యూసెక్కుల నీటిని ఎడమ కాల్వ ద్వారా ఎస్ఎస్ ట్యాంకుకు సరఫరా చేస్తున్నారు. జీడీపీలో ఉన్న నీటితో మూడు నెలల పాటు నగర వాసులకు ఇవ్వవచ్చునని జల వనరుల శాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. వేసవిలో తాగు నీటిని సమస్య తలెత్తే కాలనీలను ముందస్తు అధికారులు గుర్తించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందుకు రూ. 1.80 కోట్లు బడ్జెట్ కేటాయింపులు కూడా చేశారు.

రూ.82 కోట్లతో సుంకేసుల నుంచి పైపులైన్ ఏర్పాటు


సుంకేసుల బ్యారేజీ నుంచి నగర వాసుల దాహార్తిని తీర్చేందుకు 23 కి.మీ పైపులైన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోకి వేస్తున్నారు. రూ.82 కోట్లతో చేపట్టిన పనులు పైపులైన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. బ్యారేజీ దగ్గర ఇన్‌లెట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. మునగాలపాడు పంపింగ్ స్టేషన్ ప్రాంగణంలోనే 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.15.10 కోట్లు వెచ్చించి 15 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటు పనులు పూర్తి చేశారు. దీంతో అదనంగా కల్లూరు ప్రజలకు ట్రీట్ చేసిన నీటిని అందిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం



ఇన్‌పుట్ డీలర్లకు అవగాహన కల్పిస్తున్న డీపీఎం

కర్నూలు(అగ్రికల్చర్): ప్రకృతి వ్యవసాయంలో నేల కలుషితం కాకుండా ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ పద్ధతులు పాటించడం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన పెంచుకుని రైతులను చైతన్య పరచాలని ఇన్‌పుట్ డీలర్లకు సూచించారు. ఆదివారం వ్యవసాయశాఖ కర్నూలు ఏడీఏ కార్యాలయంలో దేశీ డిప్లమో కోర్సు కింద ఇన్‌పుట్ డీలర్లకు ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగు మందులు విచ్చలవిడిగా వినియోగించడం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని, పంటల్లో చీడపీడల బెడద మరింత పెరుగుతుందని తెలిపారు. నేల ఆరోగ్యాన్ని కాపాడడం, ఆరోగ్యవంతమైన పంటలు పండించడం కేవలం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. ఈ విధానంలో కేవలం గో ఆధారిత ఎరువులు, వేప కషాయాలు వినియోగిస్తారని పేర్కొన్నారు. ఫలితంగా నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని వివరించారు. జిల్లాలో వందలాది మంది రైతులు కొన్నేళ్లుగా ప్రకృతి వ్యవసాయంలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత జేడీఏ జయచంద్ర, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.





పోలింగ్ బూత్ కొత్త నమూనా, పోలింగ్ సిబ్బంది కూర్చునే టేబుళ్ల వెనుక ఏజెంట్లకు వేసిన కుర్చీలు

పోలింగ్ బూత్ లోపల ఇదీ మార్పు

వెల్దుర్తి(కృష్ణగిరి): ఈ సారి ఎన్నికల్లో పోలింగ్ బూత్ లోపల కొన్ని మార్పులు చేశారు. ఏజెంట్లు.. పోలింగ్ సిబ్బంది (ఓపీఓలు, ఏపీఓలు) ఎదురుగా కాకుండా వెనుక కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. గతంలో ఏజెంట్లు కూర్చునే స్థానాన్ని ప్రత్యేకంగా బూత్ ఆఫీసరైన ప్రిసైడింగ్ ఆఫీసర్(పీఓ)కు కేటాయించారు. ఓటర్ కంపార్ట్‌మెంట్ల (ఎంపీదొకటి, ఎమ్మెల్యేదొకటి) మధ్య ఓపీఓకు స్థలాన్ని కేటాయించారు.



పీఓకు కేటాయించిన స్థలం



ఓటింగ్ కంపార్ట్‌మెంట్ల మధ్య ఓపీఓ టేబుల్

రైలు కింద పడి భార్యాభర్తలు ఆత్మహత్య

కర్నూలు: కల్లూరు మండలం ముజఫర్ నగర్‌లో నివాసముంటున్న బోయ సత్యానంద్ అలియాస్ బాబు (35), బోయ సుజాత (32) దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. గద్వాల జిల్లా ఐజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన సుజాతకు ముజఫర్‌నగర్‌కు చెందిన బాబుతో 16 ఏళ్ల క్రితం పెళ్లి అయింది. వీరికి ఇద్దరు కొడుకులు, కూతురు సంతానం. భర్త ఆటోడ్రైవర్, భార్య ఆశా వర్కర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. కుటుంబ కలహాలతో కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. ఆదివారం సాయంత్రం సత్యానంద్ మద్యం తాగి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పడంతో తాను కూడా వస్తానని, ఇద్దరూ కలిసి చచ్చిపోదామని డోన్ రోడ్డులోని జీవీఆర్ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఉన్న రైలు పట్టాల వద్దకు చేరుకున్నారు. డోన్ నుంచి కర్నూలుకు వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు కర్నూలు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. విషయం తెలియడంతో బంధువులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని రోదించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ కేంద్రానికి తరలించి ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

బీసీ స్వగ్రామంలోనే టీడీపీకి షాక్



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యనకండ్లకు చెందిన 400 కుటుంబాలు

- 400 కుటుంబాలు టీడీపీ వీడీ వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె రూరల్: బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సొంత గ్రామమైన యనకండ్ల గ్రామానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీతో పాటు అన్నివర్గాలకు చెందిన 400 కుటుంబాలు ఆదివారం టీడీపీ వీడీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాటసాని పార్టీ కండువావేసి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యనకండ్ల గ్రామంలో జరిగిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనను ఫ్యాన్‌కు గుర్తుకు ఓటువేసి, వేయింది అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి ,బీసీ మహేశ్వరరెడ్డి, బొబ్బల మద్దిలేటి, పాపసాని గోపాల్‌రెడ్డి, బి మధుసూదన్‌రెడ్డి, వడ్డె సుబ్బారాయుడు, సంజీవగౌడ్, సాంబశివారెడ్డి, బాలీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, గొల్లబ్రహ్మం, సుబ్రమణ్యం, నాగేషుడు మరికొందరు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మాటిచ్చాడంటే.. చేస్తాడంతే

- విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్
- నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎంపీ పోచా



భారీ సంఖ్యలో హాజరైన జనం

బొమ్మలసత్రం: ఏదైనా చేస్తానని మాట ఇచ్చాడంటే చేసి చూపించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దేశం సులోచన, దేశం సుధాకర్‌రెడ్డితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు స్థానికులు గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ..2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి చూపించారని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఓటు అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని చెప్పారు. ప్రజలకు మరింత మేలు చేసేందుకు ఈ ఎన్నికల్లో నవరత్నాల ప్లస్‌తో ముందుకు వస్తున్నారని.. ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2014లో వారిచ్చిన హామీలు.. ఆ తర్వాత ఏ విధంగా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ 21 ఏళ్ల అధికారంలో ఉన్నా నంద్యాలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. ఆ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా.. కుట్రలు చేసినా గెలిచేది వైఎస్సార్‌సీపీనే అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నాయకులు మధుసుదన్ రెడ్డి, గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అజయ్ నాయుడు, రవి కుమార్‌రెడ్డి, సోమశేఖర్ పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది ప్రజా ప్రభుత్వమే!

- డీ పట్టా భూములపై పేదలకు సర్వహక్కులు
- మద్దిలేటయ్య క్షేత్రాభివృద్ధి ప్రతిపక్షాలకు ఎందుకు కనిపించదు
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి




గూటుపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: నెల రోజుల్లో ప్రజలందరీ ఆశీర్వాదంతో మళ్లీ వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాపసాని కొట్టాల, తవిసి కొండ, హుసేనాపురం, గూటుపల్లె గ్రామాల్లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బుగ్గనకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో బుగ్గన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలను రైతులగా మార్చిందన్నారు. గూటుపల్లె గ్రామంలో 300 మంది రైతులకు 500 ఎకరాల ప్రభుత్వ భూమి పంచడం జరిగిందన్నారు. డీ పట్టా భూములపై సర్వ హక్కులు కల్పించి 150 మంది రైతులకు మరో 200 ఎకరాలు పంపిణీ చేశామన్నారు. వక్ఫ్ భూములలో ఉండి పోయి 1738 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయలేని విధంగా మిగిలిపోతే వాటిని కూడా కన్వర్షన్ చేయించే ప్రతి పాదనలను కలెక్టర్ ద్వారా వక్ఫ్ బోర్డు సీఈఓకు పంపినట్లు పేర్కొన్నారు. చెప్పిన్నవన్ని చేసే వారికి, చెప్పిందేది చేయని చంద్రబాబుకు మే 13వ తేదీన ఎన్నికల జరగనున్నాయన్నారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచి పార్టీలు ఫిరాయించిన నాయకులను నమ్మొద్దన్నారు. మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ పదవిని స్వలాభం కోసం మినహా ఏనాడు ప్రజల సాయం కోసం ఉపయోగించలేదన్నారు. రూ. 50 కోట్లతో మద్దిలేటి స్వామి ఆలయ స్వరూపాని మార్చడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. వేల కుటుంబాలకు కుల దైవమైన పాలుట్ల రంగస్వామి ఆలయం అభివృద్ధి ప్రతి ప్రక్షాలకు కనపడలేదాన్నారు. బేతంచెర్లలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంగా చేసుకోవడం అభివృద్ధి కాదా అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని మంత్రి బుగ్గన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు శ్రీరాములు, లక్ష్మీదేవి, వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వెంకట స్వామి, పెద్ద రంగప్పగారి రంగస్వామి, శ్రీను, నాగేశ్వరరావు, బరగోడ్ల రంగస్వామి, రాజశేఖర్, మిద్దె శ్రీను, బండి కాటి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి,తిరుమలేశ్వర్ రెడ్డి, తిమ్మయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు కేరాఫ్ కరువు

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య



ప్రసంగిస్తున్న ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య



కల్లుకుంటలో ప్రచారానికి హాజరైన ప్రజానీకం

మంత్రాలయం/పెద్దకడబూరు: చంద్రబాబు కేరాఫ్ కరవు కాగా.. వెన్నుపోటు పొడవడంలో ఆయనకు సాటెవ్వరూ లేరని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డితో కలిసి పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం, కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు వస్తే కరువు తప్ప ఏమీ ఉండదని ఎద్దేవా చేశారు. ఏనాడూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచన చేసిన వ్యక్తి కాదన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో చెప్పుకోవడానికి ఏ గొప్ప పథకం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 అంబులెన్స్, జలయజ్ఞం తదితర పథకాలు గుర్తు వస్తాయన్నారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, విద్యా కానుక, విద్యా దీవెన, విదేశీ విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, సచివాలయం వ్యవస్థ ఇలా నవరత్నాల పథకాలు చరిత్రలో నిలిపోయేలా ఉన్నాయని కొనియాడారు. ఇలాంటి పథకాలు చంద్రబాబులో చరిత్రలోనే లేవని, పబ్బం గడుపుకోవడానికి లేనిపోని హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు మేలు జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్ము ఒక్క జగనన్నకే ఉందన్నారు. టీడీపీ ఓడిపోవడం ఖాయమన్నారు. ఆయనతోపాటు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, రోడ్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు టీడీపీలో 'పోల్ మేనేజ్‌మెంట్' కేటుగాళ్లు!

- ప్యాకేజీ ముఠాతో ప్రలోభాలకు ఎత్తులు
- విశ్రాంత ఉద్యోగుల ద్వారా బీజేపీ నేత కుట్రలు

కర్నూలు: జిల్లాలో ఒకప్పుడు విధులు నిర్వహించిన ఉద్యోగులు వాళ్లు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేసి ఖాళీగా ఉంటున్నారు. ఇటువంటి వారితో కర్నూలు తెలుగుదేశం పార్టీ కొత్త కుట్రలకు తెర లేపింది. వారితోనే అడ్డదారులు తొక్కిస్తోంది. కర్నూలు బరిలో ఉన్న టీడీపీ అభ్యర్థి తరఫున కిరాయి సైన్యంగా ఉపయోగించుకుంటోంది. వారిని ప్రయోగించి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందేలా కుయుక్తులు పన్నుతున్నారు. ఒక బీజేపీ నేత కనుసన్నల్లో ఎన్‌జీఓ మాజీ అధ్యక్షుడి పర్యవేక్షణలో స్టార్ హోటల్ కేంద్రంగా ఓట్ల కొనుగోలు భారీగా జరుగుతోంది. గెలుపును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బీజేపీ నాయకుడు ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఇవ్వడానికి సిద్ధపడినట్లు చర్చ నడుస్తోంది. గెలుపు అవకాశాలు సన్నగిల్లడంతో పోల్ మేనేజ్‌మెంట్ పేరుతో అన్ని వర్గాల ఓటర్లకు డబ్బుతో ఎర వేస్తున్నారు. రెండుసార్లు ఓటమిపాలు కావడంతో సానుభూతి కోసం వెంపర్లాడుతూ ఓట్ల బేరసారాలు సాగిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

పది మందితో ప్రత్యేక బృందం

జిల్లాలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కొంతమందిని బీజేపీ నేత చేరదీసి సుమారు పది మందితో ఒక బృందాన్ని నియమించి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి ఓట్ల కొనుగోలులో కీలక పాత్ర పోషించేలా బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగులను ప్రలోభపెట్టి టీడీపీకి అనుకూలంగా వ్యవహరించేలా చూడటంతో పాటు నగదును ఓటర్లకు చేర్చడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం విశ్రాంత ఉద్యోగుల బాధ్యతల్లో కీలకం. ఓట్ల కొనుగోలు కోసం సహకారం అందిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగులకు బీజేపీ నేత భారీగా నజరానాలు అందజేస్తున్నారు. కొంతకాలంగా వారికి సంబంధించిన అన్ని ఖర్చులు భరిస్తున్నారు.

అపార్ట్‌మెంటు ఓటర్లతో ఒప్పందం

స్టార్ హోటల్ కేంద్రంగా ఓట్ల కొనుగోలు వ్యవహారం నడుస్తోంది. ఇందులో కీలక పాత్ర వహిస్తున్న విశ్రాంత అధికారులకు రూ.5 లక్షల వరకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు సమాచారం. కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీ సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఓ సామాజిక వర్గం వారు ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇది తెలిసిన టీడీపీ వారు అక్కడ వాలిపోయారు. అపార్ట్‌మెంట్ డెవలప్‌మెంట్, నెలవారీ నిర్వహణ ఖర్చుల కోసం రూ.50 వేల నగదు ముట్టజెప్పి మద్దతు కోరారు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న వారికి ఓటుకు ఇంత ఇస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు నగరంలో సుమారు నాలుగు వందలకు పైగా అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. అందులో ఉంటున్న వారి ఓట్లను గంపగుత్తగా కొనుగోలుకు అభ్యర్థి సామాజిక సంక్షేమ సంఘం నాయకులను రంగంలోకి దింపారు. వారం రోజులుగా సంక్షేమ సంఘం నాయకులు అపార్ట్‌మెంట్లలో పర్యటిస్తూ వారి ఓట్ల కొనుగోలుకు తెర లేపారు.

క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నవారికి చెల్లింపులు

తనకు ఓటు వేసేలా చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించే బూత్‌స్థాయి నేతలతో రెండు రోజుల క్రితం స్టార్ హోటల్‌లో అంతర్గత సమావేశం జరిగింది. వారికి కూడా భారీగా తాయిలాలు ప్రకటించి పోలింగ్ రోజు వరకు వార్డుల్లో క్రియాశీలకంగా పని చేసి ఎన్నికల్లో గట్టెక్కించాలని అభ్యర్థించారు. తన ఎన్నికల్లోనూ బీజేపీ నేత ఇదే వ్యవహారాన్ని అనుసరించినప్పటికీ ఓటమి పాలయ్యారు.